**గౌరవనీయ న్యాయమూర్తి శ్రీ జి.చంద్రయ్య**

**మరియు**

**గౌరవనీయ న్యాయమూర్తి శ్రీ ఏం.ఎస్.కె.జైస్వాల్**

**సి.ఏం.ఏ. సంఖ్య.38/2015**

**తీర్పు:-** (న్యాయమూర్తి *శ్రీ ఏం.ఎస్.కె. జైస్వాల్ గారిచే వెలువరించబడెను)*

మిస్లేనియస్ పిటిషన్ ను విచారించు సమయములో, ఇరువైపుల న్యాయవాదుల అంగీకారముతో ప్రధానమైన అప్పీలును తుది పరిష్కారము కొరకు విచారణ కొరకు తీసుకొనబడెను.

**2.** XIII అదనపు డిస్ట్రిక్ మరియు సెషన్స్ జడ్జి, నరసరావు పేట,గుంటూరు జిల్లా వారు జి.డబ్ల్యు.ఓ.పి. సంఖ్య.47/2013లో తేది.14-08-2014నాడు జారీ చేసిన ఉత్తర్వుకు వ్యతిరేకముగా, ఈ అప్పీలును దాఖలు చేసిరి. అట్టి ఉత్తర్వులు జారీ కాబడినట్టి కేసులో, చిలకలూరి పేట, పురుషోత్తమపట్నం గ్రామ పరిధిలోని 133.33 చదరపు గజాలు విస్తీర్ణము గల రెసిడెన్షియల్ ప్లాటు ను అన్యాక్రాంతము చేయుటకు పిటిషనరు తరుపున ఆమె సంరక్షకుడు-తండ్రి, అనుమతి కోరగా, అది నిరాకరించబడినది.

**3.** గీత నాగ మంజూష పేరు గల మైనర్ బాలిక, వయస్సు 14 సంవత్సరములు, ఆమె తల్లి దండ్రులతో హాజరైనది.

**4.** అప్పీలుదారు తరపున గల న్యాయవాది, ధరలు పెరిగే అవకాశము గానీ, అసాంఘిక శక్తులు, స్థలమును ఆక్రమించుకోనురేమో అని, భయపడాల్సినదేమీ లేదని పేర్కొనెను.

**5.** తొమ్మిదవతరగతి చదువుచున్న మైనర్ బాలికను మేము పరిశీలించాము. పిటిషనర్ యొక్క తండ్రి, తెలివిగా పెట్టుబడి మైనరు బాలిక

పేరుతో రెసిడెన్షియల్ ప్లాట్ ను కొనుగోలు చేసి, బాలిక యొక్క చదువు కొరకు మరియు దైనిక అవసరాల కొరకు ఇప్పుడు ప్లాట్ ను విక్రయించదలచెను. మైనరు బాలికతోపాటు, ఆ జంటకు మరియొక కుమార్తె, కుమారుడు కలరు. అట్టి ప్లాట్ మున్సిపాలిటీ పరిధిలోనూ, ఆమోదించబడిన,మున్సిపాలిటీ లేఅవుట్ గాను ఉన్నది. అంచనా మదింపు ధర 1.25 లక్షల వరకు ఉండును.

**6.** పై అంశములను పరిశీలించి, అట్టి రెసిడెన్షియల్ ప్లాట్ను, ఈ దశలో విక్రయించుట సముచితము కాదనియూ,నాలుగు సంవత్సరాలలో మైనరు బాలిక యుక్త వయస్సురాల అవుతుంది, గనుకనూ, మైనరు బాలికకు ప్రయోజనము చేకూరదనియూ, మా అభిప్రాయము మరియు పిటిషనరు కూతురు మరియు ఆమె పేరున అట్టి ఆస్తి ఉన్నందున, అట్టి ప్లాట్ ను విక్రయించుట వలన ఏ సమస్యా పరిష్కారము కాదు. మరియు అట్టి ప్లాట్ ను విక్రయించుటకు సరియైన కారణమును చూపలేదు. మైనరు బాలిక యొక్క శ్రేయస్సు దృష్ట్యా, పిటిషనరుకు ఎలాంటి ఉపశమనము ఇచ్చుటకు మేము మొగ్గు చూపము. దిగువ కోర్టు వారు ఆక్షేపణ పిటిషన్ ను త్రోసి పుచ్చుట సముచితమైనది. మేము వారితో అంగీకరించుచున్నాము.

**7.** దీని ప్రకారం, సివిల్ మిస్సెలేనియస్ అప్పీల్ కొట్టివేయబడెను.ఖర్చులకు సంబంధించి ఎటువంటి ఉత్తర్వు లేవు.ఈ అప్పీల్ లో పెండింగ్ లో ఉన్న ఇతర పిటిషన్లు ఏదైనా ఉంటే అవి కొట్టివేయబడెను.

న్యాయమూర్తి, జి.చంద్రయ్య

న్యాయమూర్తి ఎం.ఎస్.కె.జైస్వాల్

తేది.12-03-2015